విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 07 డిసెంబరు 2024 8 పేజీలు

ఒప్పంద వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహాసభలను

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరువూరు: ఈ నెల 19వ తేదిన విజయవాడ జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఒప్పంద వైద్య ఉద్యోగులు, కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) 6వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు మర్సకట్ల త్యాగరాజు కోరారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఒప్పంద వైద్య సిబ్బంది, ఏఐటీయూసీ నాయకులు రాష్ట్ర మహాసభల పోస్టరును ఆవిష్కరించారు. ఈ మహాసభలు విజయవాడలోని సీపీఐ కార్యాలయం దాసరి భవన్‌లో 19వ తేది ఉదయం 10 గంటలకు జరగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖలోని ప్రభుత్వాసుపత్రులు, బోధనా కళాశాలలో పనిచేస్తున్న పొరుగు సేవలు, పారిశుద్ధ్య విభాగం, భద్రత, చెదలు నియంత్రణ విభాగాల సిబ్బంది సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుందన్నారు. సంఘం పోరాటాల ఫలితంగా పొరుగుసేవల సిబ్బందికి బకాయి వేతనాలు, 35 సెలవులు సాధించుకోవటం జరిగిందన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి రూ.16 వేలు వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవుతో పాటు జాతీయ పండుగ సాధారణ సెలవులు వంటి సౌకర్యాలు దశలవారి పోరాటాల ద్వారా అమలు జరిపిం చుకోవడం గర్వకారణం అన్నారు. ఇంకా చాలా ఆసుపత్రులలో ఈ సౌకర్యాలు అమలుకు నోచుకోలేదని దానికి సంఘ సహకారంతో సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యారోగ్య శాఖలోని పొరుగు సేవలు, పారిశుద్ధ్యం, భద్రత, చెదలు నియంత్రణ సిబ్బంది అందరూ ఈ మహాసభకు హాజరై జయప్రదం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కే.నాగుల్ మీరా, తిరువూరు ఏఐటీయూసీ నాయకులు మాల పాటి ఉదయ్, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.సుభాని, నాయకులు పాలకుర్తి సునీల్, గురుబ్రహ్మం, బాణాల అశోక్, వెంకటేష్, వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కాకర్లమూడి మరియమ్మ, సభ్యులు మరకాల కుమారి, మరకాల వజ్రమ్మ, అలవాల చిట్టెమ్మ, నేలపాల పద్మ,కోటా సుశీల, జంపాల సుగుణమ్మ, వంగూరి నాగమణి, ఎస్.వెంకటరమణ, రిబ్బే సీతా మహాలక్ష్మి, కొలికి పోగు సుశీల, కోటా ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

బందెల నాసర్ జీకి అభినందన సభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: ఇటీవల విజయనగరంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బందెల నాసర్‌జీ అభినందన సభ గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండారపు యశ్వంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, నాయకులు నూనె పవన్ తేజ, వీరమణి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్ని తిరుపతయ్య, ముప్పాళ్ల శివశంకరరావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, గుంటూరు నగర ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల రాంప్రసాద్, మంగా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బాబార్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గోలి సాయి, బన్నీ, సీపీఐ జిల్లా కార్యాలయ కార్యదర్శి రమణ, మున్సిపల్ నగర యూనియన్ నాయకులు కోటి వీరాంజనేయులు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు చినిపోతుల శ్రీనివాస్, చల్లా మరియదాస్, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖర రావు, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి చెవుల పున్నయ్య, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, సీపీఐ నగర సమితి సభ్యులు ఆకిటి రామచంద్రుడు, రాగం చంద్రమౌళి, యోగయ్య, జనసేన నాయకులు బందెల నవీన్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు ప్రవీణ్, అరుణ్ తదితరులు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే

రెవెన్యూ సదస్సులు: కలెక్టర్

విశాలాంధ్ర-తాడేపల్లి/పెదకాకాని : భూ సంబంధిత రెవెన్యూ సేవలు, ఫిర్యాదులు ప్రజల వద్దకే వచ్చి పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో, పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులను సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ, సీసీఎలీ అదనపు కమిషనర్ ప్రభాకర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. వడ్డేశ్వరం పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న రెవెన్యూ సదస్సులో మిగతా 2 లో

అంబేద్కర్‌కు కలెక్టర్ ఘననివాళి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాలులో శుక్రవారం కలెక్టర్ డీకే బాలాజీ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నత ఆశయాలు అనుసరణీయమని, ఆయన భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కె.చంద్రశేఖర రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏఓ, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొని అంబేద్కర్ చిత్ర పటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

బందెలకు సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బందెల నాసర్ జీను సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబులు శుక్రవారం ఘనంగా సత్కరించారు.

దళారుల నుంచి ధాన్యం రైతులను కాపాడాలి: ఉలవలపూడి 3లో

సమ న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచిన అంబేద్కర్ 4లో

రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్ 7లో

మహోన్నత రాజ్యాంగం అందించిన అంబేద్కర్

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర - వినుకొండ : దేశ ప్రజానీకానికి మహోన్నతమైన రాజ్యాంగ గ్రంథాన్ని అందించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్‌లో శుక్రవారం సీపీఐ వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ దేశంలోని పేద దళిత బల హీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి, హక్కుల కొరకు సాంఘిక ఆర్థిక రాజకీయాలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ఆయన రచనలు అత్యద్భుతంగా దేశ ప్రజలకు ఉపయోగపడ్డాయని కొనియాడారు. రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు సమానంగా అమలు పరచాల్సిన ప్రభుత్వాలు నేడు అనేక మైనారిటీ మతస్తుల ప్రజలపై హింసను ఉసిగొల్పి వారిలో అభద్రతాభావాన్ని కల్పిస్తున్నారని ఇది క్షమించరాని నేరమని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలకు, ప్రభుత్వాలకు ఉన్నదని దీనిని కాల దన్నుకున్న రోజున దేశం విచ్ఛిన్నం అయిపోతుందని అంబేద్కర్ అనాడే అన్నారని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కూలదోస్తు నేడు కేంద్రంలోని కొందరు పెద్దలు కొన్ని రాష్ట్రాలలో మతోన్మాద ఘర్షణలతో ప్రజలను మూక హింసలకు గురి చేస్తూ మిగతా 2 లో

విలేకరులు కావలెను

ఎన్టీఆర్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో విలేకరులుగా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. కనీస విద్యార్హత ఇంటర్. స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన కలిగి ఉండాలి. తెలుగు భాషలో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం, మైలవరం, రెడ్డిగూడెం

సంప్రదించండి..

విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం,
చంద్రంబిల్డింగ్స్, చుట్టుగుంట, విజయవాడ - 520004.

ఫోన్ :8886782790, e-mail: visalvja@gmail.com

మొదటి పేజీ తరువాయి

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటున్న విధానాన్ని, ఆన్‌లైన్ నమోదు, గ్రామ మ్యాపులను, రికార్డులను పరిశీలించారు. సదస్సుకు వచ్చిన ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శుక్రవారం ప్రారంభమైన రెవెన్యూ సదస్సుల్లో వ్యవసాయ, నివాస స్థలాలపై రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు, నిషేధిత భూముల జాబితా సమస్యలు, మ్యుటేషన్, అడంగల్, సర్వే, భూ రికార్డులలో సవరణలకు సంబంధించి అర్జీలను స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదస్సులో రెవెన్యూ శాఖతో పాటు రిజిస్ట్రేషన్, దేవాదాయ, వక్ఫ్ బోర్డు ఇతర శాఖల అధికారులు పాల్గొంటారని, సంబంధిత శాఖలకు అనుసంధానమైన భూ సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిష్కరిస్తారన్నారు. జిల్లాలోని 173 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు జరుగుతాయని, దీనికి సంబంధించిన షెడ్యూల్ గ్రామాల్లో స్థానిక ప్రచార ప్రసార మాధ్యమాల ద్వారా, సచివాలయ ఉద్యోగుల వాట్సాప్ గ్రూపు లోను విస్తృతంగా ప్రచారం కల్పించడం జరుగుతుందన్నారు. సదస్సులు జరిగే తేదీకి రెండు రోజులు ముందు నుంచే గ్రామంలో ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రతిఒక్కరికి తెలియచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రెవెన్యూ సదస్సులో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ మాట్లాడుతూ భూమికి సంబంధించి సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. వడ్డేశ్వరం గ్రామంలో రెవెన్యూ సదస్సుకు వచ్చిన స్థానికులు మురుగుడు హనుమంతరావు కాలనీలో, రాధా రంగా నగర్‌లో 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని, నివాస స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందించాలని కోరారు. గ్రామంలో స్వయం సహాయక సంఘ సభ్యులు సమావేశం నిర్వహించుకోవడానికి భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. స్థానికులు తెలియజేసిన అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ నివేశ స్థలానికి సంబంధించి భూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి నిబంధన ప్రకారం రెగ్యులైజేషన్‌కు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను, అధికారులను ఆదేశించారు. అనంతరం పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. సదస్సులో గ్రామ మ్యాపు అర్జీలు ఆన్‌లైన్ నమోదు గ్రామ రికార్డులను పరిశీలించారు. సదస్సులో ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి రెవెన్యూ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ రికార్డులోని ఆర్ఎస్ఆర్‌లో ప్రామాణికంగా తీసుకొని అడంగల్ 1బి ఇతర రికార్డుల్లో భూ యజమానుల వివరాలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల మండల స్థాయి ప్రత్యేక అధికారులు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జిల్లా మేనేజర్ లక్ష్మీ కుమారి, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మి, తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్య, పెదకాకాని తహశీల్దార్ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

మహోన్నత రాజ్యాంగం అందించిన అంబేద్కర్

అమానవీయంగా మారణకాండ సృష్టిస్తున్నారని ఇటువంటి దుర్మార్గ చర్యలపై కేంద్రం సాచివేత ధోరణి అవలంబిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభిన్న అందరికీ మత స్వేచ్ఛ ఉంటుందని దానిని అందరూ గౌర వించాలని ఆనాడే సమస్త సమాజం ప్రజానీకం ఆనందంగా నవభారతంగా వెలుగొందుతుందని ఆయన అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, రాయ బారం వందనం, ఎ.పవన్ కుమార్, షేక్ మస్తాన్, జిల్లి వెంకటేశ్వర్లు, కె.మల్లికార్జునరావు, ఖాదర్ వలి, మస్తాన్వలి, కొత్త కుమారి, కొమ్ము పుష్పలత, గాలేటి అంజి, గురమ్మ, కోటమ్మ, కాలవ అక్కమ్మ, దాసరి రాయలమ్మ, మేడి ఈరమ్మ, దావులూరి సంజన, అచ్చుకట్ల బాల, నాలకపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, PATAN AMANULLA KHAN (Old Name), S/o. Patan Rahamatulla Khan, Resident of Door No.11-4, Amudala Factory St, Amaravathi, Palnadu District - 522020, Andhra Pradesh. I have changed my surname as PATHAN AMANULLA KHAN (New Name) S/o. Patan Rahamatulla Khan. Hereafter my surname is known as PATHAN AMANULLA KHAN (New Name) S/o. Patan Rahamatulla Khan.

RAYAPATI VENKATA RANGA RAO COLLEGE OF EDUCATION
(Non Minority) J.K.C. College Road, GUNTUR-522006, A.P.

Admission Notification for B.Ed. Category-B Seats and Spot Admissions

Applications are invited from eligible candidates seeking admission into Two year B.Ed.Course 2024-26 under Category-B (Management Quota) and Spot admissions. The candidates with Original certificates and Xerox copies may approach the undersigned. Filled-in application along with all Original certificates and Xerox copies shall be submitted in the college office on or before 13-12-2024.
No. of seats available : M.Q. (Cat-B)-37, Spot-104, EWS -15.
Date of Spot Admissions: 13-12-2024, 02:00 p.m.
Website: www.rvrrced.org, E-mail: rvrrce@rediffmail.com, Phone: 0863-2350496
Date : 07-12-2024
Place : Guntur
GADDE MANGAIAH, Secretary & Correspondent

లోకేష్ ఆధ్వర్యంలోనే ఫేక్ పోస్టులు: అంబటి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ అధికారిక ఖాతా నుంచే మార్ఫింగ్‌లు.. నారా లోకేష్ ఆధ్వర్యం లోనే ఫేక్ పోస్టులు పెడుతున్నారని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. శుక్రవారం టీడీపీ అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుంచి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై మార్ఫింగ్ ట్వీట్‌తో పాటు, సీమరాజా అనే పేరుతో యూ ట్యూబ్‌లో తనను, తమ పార్టీ నాయకులను అసభ్యంగా పద జాలంతో దూషిస్తున్న వ్యక్తిపై చర్య లు తీసుకోవాలని కోరుతూ ఆయన గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో రెండు ఫిర్యాదులు చేశారు. అంబటి మాట్లాడుతూ టీడీపీ అధికారిక హ్యాండిల్ నుంచి మా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై చాలా అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ పోస్టులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ టీడీపీ పోస్టును ట్యాగ్ చేసి ఈ విధంగా మార్ఫింగ్ చేసి మాకు నీతులు చెబుతూ కేసులు పెడుతున్నారు. చంద్రబాబు, లోకేశ్ మీద ఇలాంటి మార్ఫింగ్‌లు చేయలేమా? అని నా అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుంచి చెప్పినా వారు పోస్టును తొలగించలేదన్నారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ఇన్‌చార్జి నూరి ఫాతిమా, లీగల్ సెల్ ప్రతినిధులు ఉన్నారు.

శ్రోతలను రంజింప చేసేదే 'మంచికథ'

బాల సాహితీవేత్త గోవిందరాజు మాధురి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కథ చెప్పటం అంటే అనుభవాలను, జ్ఞాపకాలను సరళమైన భాషలో చెప్పి శ్రోతలను రంజింపచేయటమేనని బాల సాహితీవేత్త గోవిందరాజు మాధురి అన్నారు. గుంటూరు విశాలాంధ్ర 24వ పుస్తక మహోత్సవాలు పురస్కరించుకుని స్థానిక లాడ్జిసెంటర్‌లో ఉన్న ఏఎల్ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సుప్రసిద్ధ కవి శ్రీ ఆలూరి బైరాగి శత జయంతి సాహిత్య వేదికపై గుంటూరు సర్వజనాసుపత్రి డాక్టర్ చిగురుపాటి యశస్విని అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం 'కథ చెప్పండి-విద్యార్థులకు పోటీ' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోవిందరాజు మాధురి మాట్లాడుతూ గతంలో విద్యార్థులు పోటీల్లో పాల్గొనటానికి సంప్రదాయ వేదికలు ఉండేవని, అయితే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ కాలంలో డిజిటల్ వేదికలు వచ్చాయని పేర్కొన్నారు. సంప్రదాయ వేదికలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. డాక్టర్ యశస్విని తన అధ్యక్షోపన్యాసంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. 24 సంవత్సరాలుగా అరసం విశాలాంధ్ర సంస్థలు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుండటం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లిఖార్జునరావు విద్యార్థులకు అనేక ఉపయుక్తకరమైన సూచనలు చేశారు. ఈ పోటీల్లో నగరంలోని విద్యా సంస్థల నుంచి యాభై మందికి పైగా విద్యార్థి నీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివ ప్రసాద్, విశాలాంధ్ర బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమం :

గుంటూరు విశాలాంధ్ర 24వ పుస్తక మహోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం 6.30 గంటలకు అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన అమరజీవి తుమ్మల వెంకటరామయ్య సాహితీ పురస్కార సభ జరగనుంది. వేగి వేమన విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర రెడ్డికి విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరనాథరెడ్డి సత్కార ప్రదానం చేయనున్నారు. అభ్యుదయ సాహిత్యంపై వక్తలు ప్రసంగించనున్నారు.

గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సభ

విశాలాంధ్ర-తెనాలి : కొత్తపాతల తెలుగు సాహిత్య సంధికాలంలో ఉదయించిన కవితా భాస్కరుడు గురజాడ అని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ నాయకులు బి.వి.నారాయణ చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, అభ్యుదయ కళాసమితి, తెనాలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ఎస్‌టియు నాయకులు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించారు. నారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచ సాహితీ క్షేత్రాన్ని సుభిక్షం చేసి అనంతకాలాలకు సమకాలీకునిగా సార్వజనీన సాహితీ జీవనదిగా సాగిపోతున్న వైతాళికుడు గురజాడ అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్ అని దేశభక్తికి నిజనిర్వచనాన్నిచ్చి భౌగోళిక ప్రాకృతిక భావాలతో కూడిన అర్థాలను తొలగించి దేశమంటే మనుషులోయ్ అనే సత్యాన్ని తెలియజేసిన మహనీయుడన్నారు. ప్రజల భాషలో రచనలు చేసి వ్యవహారిక భాషా సంస్కరణలకు పునాదులు వేశారన్నారు. సాహిత్యాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక్కొక్క గురజాడై జాతిని పునఃనిర్మించాలన్నారు. అదే గురజాడకు మనమిచ్చే నిజమైన వారసత్వ సంస్మృతి అన్నారు. అధ్యక్షత వహించిన బెన్‌హర్ గురజాడ జీవిత విశేషాలను వివరించారు. తెలుగులో సాంఘిక నాటకానికి రూపకల్పన చేసిన ఘనత గురజాడకే దక్కుతుంద న్నారు. సమకాలీన వ్యవస్థనంతో కన్యాశుల్కం నాటకంలో గురజాడ కుప్పపోశారన్నారు. కన్యాశుల్కం నాటకాన్ని అద్భుత కళాఖండంగా తీర్చిదిద్దిన మహాశిల్పి గురజాడ అప్పారావు అన్నారు. సభా నంతరం దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల బాలికలు గురజాడ రచించిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ నృత్య రూపకాన్ని ఉపాధ్యాయని కృష్ణకుమారి దర్శక త్వంలో, ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి పర్యవేక్షణలో ప్రదర్శించారు. ప్రొఫెసర్ బి.లలితానంద ప్రసాద్, ప్రజానాట్యమండలి నిర్వాహకులు దేవరపల్లి నీలాంబ్రం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ బాలలకు బహుమతులను అందజేశారు.

పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం : మంత్రి

విశాలాంధ్ర-నరసరావుపేట: కష్టకాలంలో పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి లోని మంత్రి కార్యాలయంలో నరసరావుపేట టిడిపి ముఖ్య నేత చల్లా సుబ్బారావు శుక్రవారం లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ నరసరావుపేట రాజకీయ పరిస్థితులు, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు గురించి ఆరా తీయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నియోజక వర్గ అభివృద్ధి కోసం కష్టపడుతున్న తీరుని నారా లోకేష్ అభినందించి, చల్లా సుబ్బారావు భుజం తట్టి కష్టపడ్డ కార్యకర్తల్లో మీరు ఒకరని మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారని తెలిపింది.

CHANGE OF NAME

I, VENKATESWARLU BASVALA (Old Name) S/o Koteswara Rao Basavala, Age 56, R/o D.No.6-16, Anupalem (V), Rajupalem (M), Palnadu Dist., A.P. 522413. I have changed my name to VENKATESWARLU BASAVALA (New Name) S/o Koteswara Rao Basavala,. Hereafter my name known as VENKATESWARLU BASAVALA S/o Koteswara Rao Basavala

CHANGE OF SURNAME

I, PATAN SOFIYA KHATOON (Old Name), W/o. Pathan Amanulla Khan, Resident of Door No.11-4, Amudala Factory St, Amaravathi, Palnadu District - 522020, Andhra Pradesh. I have changed my surname as PATHAN SOFIYA KHATOON (New Name) W/o. Pathan Amanulla Khan. Hereafter my surname is known as PATHAN SOFIYA KHATOON (New Name) W/o. Pathan Amanulla Khan.

CHANGE OF NAME

I, PADMAJA BASVALA (Old Name) W/o Venkateswarlu Basavala, Age 48, R/o D.No.6-16, Anupalem (V), Rajupalem (M), Palnadu Dist., A.P. 522413. I have changed my name to PADMAJA BASAVALA (New Name) W/o Venkateswarlu Basavala, . Hereafter my name known as PADMAJA BASAVALA W/o Venkateswarlu Basavala.

HINDU COLLEGE OF EDUCATION
(Non Minority) Hindu College High School Premises
Opp: Sri Venkateswara Vignana Mandiram, Guntur-522003

B.Ed. Admissions Notification for "B" Category seats (Management Quota) and Spot Admissions along with EWS Quota

Applications are invited from Graduates and eligible candidates of Ed.CET-2024 seeking admissions in Two year B.Ed. Course 2024-26. Applications can be downloaded from College Website or obtain in person from College office.
Filled in applications along with original certificates and Xerox copies shall be submitted in the College office on or before 13th Dec 2024.
No. of Seats in Management Quota - 12 out of 50 intake
www.hinducollegeedu.org email:hinducollegeofeducation2007@gmail.com
Ph : 0863 – 2221414 Cell : 9985992656, 9866534218, 9848858907
Date : 07-12-2024
Place : Guntur.
C. VenkataRamaiah, Secretary & Correspondent

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - వినుకొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి అలెగ్జాండర్ సుధాకర్, వినుకొండ ఇంచార్జ్ బొయపాటి రామాంజనేయులు, రెడ్డి బోయిన ప్రసన్న కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో రాజ్యాంగం వ్రాయటానికి సహకరించారని తెలిపారు. అలాగే రామాంజనేయులు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ, బీసీ సంక్షేమం కోసం ఎంతగానో పాటుపడ్డారని, ప్రతి ఒక్కరు స్మరించుకోవలసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు విజయ్, కందుల దేవ, ఆడపాల శ్రీను, అనిల్, బాషా, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జేకేసీ లా కళాశాల విద్యార్థులు తెలిపారు. పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో వివిధ చట్టాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణ, ప్రభుత్వం నుంచి పౌరులు పొందాల్సిన హక్కుల గురించి వివరించారు. చట్టాల పట్ల అవగాహన ఉంటే భవిష్యత్తులో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవచ్చని వివరించారు. కార్యక్రమంలో త్రిపురం సురేంద్రప్రసాద్, కె పుల్లారావు, పి శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, మెగావత్ సాయి నాయక్, మనోహర్, నాయుడు సాయి శ్రీనాథ్, అన్నం శ్రీనివాస్, పాతపట్నం గోపి, సాహిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-నరసరావుపేట: రూరల్ మండలంలోని దొండపాడు గ్రామ పరిధిలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం క్షేత్ర స్థాయిలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంట నందు కత్తెర పురుగును గుర్తించారు. కత్తెర పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. గొంగలి పురుగు నివారణ, దాని నుంచి పంటను ఎలా కాపాడుకోవచ్చో రైతులకు సూచనలు చేశారు. అనంతరం దొండపాడు గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళి, నరసరావుపేట మండల ప్రత్యేక అధికారిగా రెవిన్యూ హాజరయ్యారు. ఈ రెవెన్యూ సదస్సు నందు ప్రజల నుంచి వచ్చినటువంటి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు, తహసిల్దార్ కె వేణుగోపాల్ రావు, ఎంపీడీవో టివి కృష్ణ కుమారి, రైతులు విశ్వేశ్వరరావు, వీఆర్వో, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-నరసరావుపేట: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివని, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహానికి, టిడిపి కార్యాలయంలోని చిత్ర పటానికి ఎమ్మెల్యే అరవింద్ బాబు శుక్రవారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

దళారుల నుంచి ధాన్యం రైతులను కాపాడాలి

ఉలవలపూడి రాము

విశాలాంధ్ర - వినుకొండ : పల్నాడు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూటమి ప్రభుత్వం వెంటనే ఏర్పాటుచేసి దళారుల నుంచి రైతులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. శుక్రవారం వినుకొండ మండల తహశీల్దార్‌కి ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉలవలపూడి రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు పండించిన ప్రతి ధాన్యం బస్తాను కొనుగోలు చేస్తామని ప్రకటించారు. అయితే ఇప్పటికే చాలామంది రైతులకు ధాన్యం వచ్చి ఉండటంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో బోకర్ల మాయలో పడి తక్కువ ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. గత ఏడాది ఈపాటికి ప్రభుత్వం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి 100 కేజీల ధాన్యం బస్తాను 2200 కొనుగోలు చేసి ఉంది. కూటమి ప్రభుత్వం 100 కేజీలను 2300 రూపాయలకు కొనుగోలు చేస్తావని చెప్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాలో ధాన్యం వచ్చి ఉండటంతో ధాన్యం బోకర్లు రైతులను మభ్యపెట్టి 1500 రూపాయల లోపే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసినట్లయితే దళారీ వ్యవస్థనుండి రైతుల్ని కాపాడిన వారవుతారని కూటమి ప్రభుత్వాన్ని రైతుల పక్షాన ఆయన కోరారు. ఈ బృందంలో రైతు సంఘం వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కాకర్ల కొండలు, రైతు నాయకులు పగడాల సుధాకర్ రెడ్డి, బ్రహ్మం, బాలస్వామి, వెంకయ్య పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-కారంపూడి: రైతుల భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు వంటి కార్యక్రమాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం నరమాలపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతు గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు 70 శాతం పేరుకుపోయాయన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం ఎటువంటి రుసుము లేకుండా రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. పాసుపుస్తకాలపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఫొటోను తీసివేసి రాజముద్ర ఉన్న నూతన పాసుపుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూ రీసర్వేలో నమోదైన తప్పులను సరిచేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 22ఏ క్రింద చుక్కల భూములుగా నమోదైన భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతుల భూములను వైసిపి నాయకులు తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారని వాటిపై విచారణ జరిపిస్తామన్నారు. అనంతరం రెవెన్యూశాఖ ఏర్పాటు చేసిన దరఖాస్తులు స్వీకరించే కౌంటర్ నందు శాసనసభ్యులు కూర్చొని రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. తొలుత డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో వి.మురళికృష్ణ, ఇన్‌చార్జ్ తహశీల్దార్ కె.పుల్లారావు, ఎంపిడివో జి.శ్రీనివా సరెడ్డి, ఎండోమెంట్ ఈవో వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఇన్‌చార్జ్ ఆర్ఐ శ్రీనివాస్, పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, పంగులూరి లక్ష్మీనారా యణ, మునుగోటి సత్యం, గ్రామసర్పంచ్ బండారు వెంకట్రావు, కారంపూడి సర్పంచ్ బాణావతు సరస్వతి బాలునాయక్, కర్నా సైదారావు, శెట్టి హనుమంతరావు, కిలారు పవన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-నకరికల్లు : భారత రాజ్యాంగం ద్వారా సమసమాజ స్థాపన కోసం విశేష కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయిని షేక్ ఫాహిం అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని చేజర్ల ఎస్‌వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు ఉపాధ్యాయులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ హసన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు గేరా మోహనరావు, ఎస్ .లలిత, పి.మాలిక, చెరుకూరి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, ఏసీహెచ్ వెంకట్రావు, బత్తుల సుందర్రావు, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదం

విశాలాంధ్ర-రెంటచింతల: పారిశ్రామిక సందర్శనలు విద్యార్థి నైపుణ్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కె.పాపయ్య అన్నారు. పారిశ్రామిక సందర్శనలో భాగంగా మండల పరిధిలోని సత్రశాలలో ఉన్న ఏపీ జెన్కో టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్ట్‌ను ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. విద్యుత్ ప్రాజెక్ట్ సిబ్బంది మల్లేష్, శ్రీనివాసాచారి విద్యార్థులకు నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన కల్పించారు. టర్బైన్ ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి, చానల్ ద్వారా నీటి ప్రవాహం, మెయిన్ కంట్రోల్ రూమ్ పని విధానం గూర్చి విద్యార్థులకు వారు క్షేత్ర పరిశీలనలో వివరించారు. ఐటీ, ఐటీఈఎస్ వృత్తి విద్య జిల్లా సమన్వయకర్త అయ్యప్ప స్వామి, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ బోధకులు వి స్వప్న, రేణుకా దేవి, శ్రీను పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

ఒక మహిళ మృతి... ఎనిమిది మందికి గాయాలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : వేగంగా వెళుతున్న ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి ఆగి ఉన్న లారీని ఢీకొన్న సంఘటన హైవే రోడ్డు పరిధిలో మండలంలో సుబ్బయ్యపాలెం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగింది. ఈ సంఘటనలో ఒక మహిళ మృతి చెందగా, డ్రైవర్‌తో సహా ఎనిమిది మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కందుకూరు వైపుకు ట్రావెల్స్ బస్సు వెళ్తుంది. హైవే రోడ్‌పై వెళ్తున్న బస్సు మండలంలో సుబ్బయ్యపాలెం గ్రామ సమీపంలో గల సత్తాయి కుంట దగ్గరకు రాగానే అదుపుతప్పి రోడ్డు మీద ఆగి ఉన్న లారీని ఢీకొన్నది. ఈ సంఘటనలో బస్సులో ముందు సీటులో కూర్చున్న పుట్టపోలు దుర్గమ్మ(56)కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలు నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం పెదపావని గ్రామానికి చెందిన వ్యక్తి. సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

క్యాటరర్స్ సెంటర్ ప్రారంభించిన జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక కారంపూడి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన షణ్ముఖ క్యాటరర్స్ సెంటర్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంద్ర బస్సులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - వినుకొండ : ఏపీఎస్ఆర్టీసీ డిపోలో గతంలో ఉన్న పాత ఇంద్ర బస్సుల స్థానంలో నూతన హంగులతో ఇప్పుడు కొత్త ఇంద్ర బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ జే. నాగేశ్వరరావు తెలిపారు. కావున నియోజకవర్గంలోని ప్రజలు గమనించి సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ముందుగా రిజర్వేషన్ కౌంటర్ వద్ద రిజర్వేషన్ చేయించుకోవలసినదిగా ఒక ప్రకటనలో తెలిపారు.

భూ సమస్యల సత్వర పరిష్కారానికి సదస్సులు దోహదం

విశాలాంధ్ర-రెంటచింతల: గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పడుతున్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు మంచి వేదిక అని మండల ప్రత్యేక అధికారి ఎం వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ 9 అర్జీలు రాగా వినతుల పరిష్కారాలు ల్యాప్‌టాప్‌లో అప్లోడ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నగేష్, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ పల్లా రామకృష్ణ, వీఆర్వో పాపయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 11 అర్జీలు

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు 11 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ తెలిపారు. అవి 5 సర్వే కోసం, 3 ఇంటి స్థలాల సమస్య, 2 ఆన్లైన్లో భూమిని ఎక్కించాలని, 1 నిషేధిత జాబితా నుంచి తొలగించాలని అర్జీలు అందినట్లు తెలిపారు.

కృష్ణా నదీ తీరాన రెవెన్యూ సభ

విశాలాంధ్ర-దాచేపల్లి: రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణా నదీ తీరానున్న తంగెడలో గ్రామ సభ నిర్వహించారు. స్థానిక రైతులు పలువురు తమ భూ వివాదాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కుటుంబరావు కు వినతి పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సత్వరమే విచారించి పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



విశాలాంధ్ర-తెనాలి : పాతగవర్నమెంటు ఆసుపత్రిలో డబుల్ హార్స్ వారి సౌజన్యంతో లెప్రా సొసైటీ ఆధ్వర్యంలో ఉన్నత విద్యనభ్యసించే పలువురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లెప్రా సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ రాధిక మాట్లాడుతూ తమ సంస్థ, డబుల్ హార్స్ ఫౌండేషన్‌లో కలిసి బోధ, కుష్ఠు వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. విద్యలో ఉన్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విద్యాభివృద్ధికోసం ఆర్థిక సాయం చేసిన డబుల్ హార్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ రమాదేవి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ అసోసియేట్ సభ్యులు, ఫైలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శనివారం 07 డిసెంబరు । 2024

డైమండ్ బాబు ర్యాలీ అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన వనమా డైమండ్ బాబు ర్యాలీని శుక్రవారం లాం గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. తొలిసారిగా తుళ్లూరు మండలం వెంకట పాలెం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దైవదర్శనానికి బయలుదేరారు. లాం గ్రామంలోకి చేరుకోగానే ర్యాలీని అడ్డుకున్నారు. రాజధాని అమరావతిలోకి ఎక్కువ మందిని అనుమతించబోమని పరిమిత ప్రకారం కుటుంబ సమేతంగా వెళ్లాలని తాడికొండ సీఐ కె.వాసు కోరారు. ఈ నేపథ్యంలో డైమండ్ బాబు సీఐ మధ్య కొద్దిపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. డైమండ్ బాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా అమరావతి రాజధానికి రావడంతో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ర్యాలీకి బయలుదేరారు. లాం, తాడికొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దు

విశాలాంధ్ర-తాడికొండ: తమ ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దని గ్రామ రైతులు బీఎస్ఎన్ఎల్ అధికారులతో వాగ్వాదా నికి దిగారు. ఈ ఘటన తాడికొండ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బీఎస్ఎన్ఎల్ కంపెనీకి సంబంధించి సెల్ టవర్‌ను గ్రామంలోని తుమ్మపూడి లక్ష్మారెడ్డి ఖాళీ స్థలంలో ఇటీవల ఏర్పాటు చేశారు. తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా తమ ఇళ్ల మధ్య సెల్ టవర్‌ను ఎలా ఏర్పాటు చేస్తారని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే అనేక రోగాలతో చచ్చి బతుకుతున్నామని, మా ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దని వేడుకున్నారు. బీఎస్ఎన్ఎల్ డీజీఎం రాజకుమార్ ఏజీఎం గిరిబాబు సర్దిచెప్పే ప్రయత్నం చేసిన వారి మాటలను రైతులు వినలేదు. మహిళలు సైతం ఆందోళనకు దిగారు.

సమ న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచిన అంబేద్కర్: దేగల



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారతజాతి పిత అని ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ కొనియాడారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేగల ప్రభాకర్ లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమని, సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామాజిక రక్షణ కల్పించిన మహోన్నత అని ప్రశంసించారు. ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరు చేసి భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి, శిఖరం అంబేద్కర్ మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోపటి రత్నం, నిశ్శంకరరావు, అమర్నాథ్, కొండెపు శేఖర్, ఉగ్గిరాల మార్కండేయులు, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా పేర్కొన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని క్రిస్టియన్‌పేట, ఏటుకూరురోడ్డు బొమ్మలు సెంటర్, లాడ్జిసెంటర్, శ్రీనగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దేశానికి చేసిన సేవలు అనితర సాధ్యమన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు ఫర్జానా, అజయ్, నాయకులు అగ్గిపెట్టిరాజు, మాద్దిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పునూరి నాగేశ్వరరావు, యాదాల చిన్న కిషోర్, యాదాల రాము, అనూప్ కె.శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి, రామయ్య, దుపాటి సల్మోన్, పొణ్యం మురళీ, నందేటి రాజేష్, గుదే నాగేశ్వరరావు, సలీం, వేణు, కేసరి సుబ్బారెడ్డి సుబ్బులు, ఆదినారాయణ రెడ్డి, నంబూరి మహేష్, ముక్కంటి, చంటి, సాగర్, కవిత, జ్యోతి, రణప్రతాప్, సుభాని, కిరణ్ ,చంటి, జఫరుల్లా, ఇస్సాకు, రాజేష్, బెనేహర్, శ్రీధర్, విజయ్, జోసంతు, సందీప్, రాజ్, సుమంత్, శేఖర్, ఎలీషా, ప్రేమ్‌రాజ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాలకు ధూళిపాళ్ల పరామర్శ

విశాలాంధ్ర-పెదకాకాని : వెనిగండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండమడుగుల తిరుమల రెడ్డి తల్లి విజయలక్ష్మి, బుల్లా ఏసోబు తండ్రి బుల్లా వెంకయ్య, బుల్లా పరమజ్యోతి భార్య సుజాత లావణ్య, రెడ్డిబత్తుల శ్రీనివాసరెడ్డి కోడలు రెడ్డిబత్తుల ప్రియ సందిని, అరిగా పాములు రెడ్డి, దానబోయిన శివయ్య ఇటీవల కాలంలో మరణించారు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌ను అమరావతికి ఆహ్వానించిన జాస్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్‌ను ఢిల్లీలోని శ్యాంనాథ్ మార్గులో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పీకర్ రామ్ నివాస్ గోయల్‌ను శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు. అనంతరం జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ఎంతో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు కలిగిన అమరావతిని సందర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బౌద్ధ విరామ క్షేత్రంగా..ప్రపంచంలో శాంతి బోధించిన గౌతమ బుద్ధులు నడియాడిన ప్రాంతంగా అమరావతి బాసిలుతుందన్నారు. స్పందించిన రామ్ నివాస్ గోయల్ తప్పకుండా అమరావతికి వస్తానన్నారు.

అంబేద్కర్ దార్శనికత ఆదర్శనీయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనికత మనందరికీ ఆదర్శం కావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాక్షించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎన్డీయే కూటమి, ఎస్సీ సెల్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించారని తెలిపారు. కార్యక్రమంలో మానుకొండ శివ ప్రసాద్, దర్శనపు యాకోబు, లాం వర్ధన్ రావు, కొమ్మినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : భారత రాజ్యాం గ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలి, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్ర రావు, డీడీ బీసీ కార్పొరేషన్ మయూరి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

అంబేద్కర్ వర్ధంతి కార్యక్ర మాన్ని గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి గద్దం పాల్ విజయ్ కుమార్, రాచకొండ జాన్ బాబు, బిళ్ళా సునీల్, కూచిపూడి విజయ, యాన్నం సుధీర్, షేక్ ఇంతియాజ్, షేక్ సుభాని, షేక్ సలీమ్, నాగేశ్వరరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, రేమిడిశెట్టి హనుమంతరావు, వాల్మీకి శ్రీనివాస రావు, బాబు, బాలస్వామి, చుక్క చంద్రపాల్, జాని, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక అరండల్‌పేటలోని జాన్ బాబు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, గద్దం పాల్ విజయ్ కుమార్, బిళ్ళా సునీల్, ఇంతియాజ్, వాల్మీకి శ్రీనివాసరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేష నలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీ నర్ జమీల్ అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేరీ, దానియేలు, వెరోణిక, రాజేష్, తంబి, ప్రియాంక, వసుమతి, నిఖిల్, తేజ, సాగర్ బాబు, నక్క చిన్న, సూర్యప్రకాష్, ఆనందకుమార్, ఆశీర్వాదం పాల్గొన్నారు.

తాడేపల్లిలో: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తాడేపల్లి ఎంటీఎంసీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ

మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే, బాషా, కాశీం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో :

భారత రాజ్యాంగ రూపకర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ఆయన విగ్రహానికి సీపీఐ నేతలు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, గోలి వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

వల్లభనేని ఆధ్వర్యంలో: తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నేతలు, కార్యకర్తలు, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో: దేశానికి వెలకట్టలేని సేవలు అందించిన బహుజన నేత, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా గళమెత్తిన అస్తిత్వ పోరాటాల వేగుచుక్క డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీడీపీ తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఉండవల్లి పల్లెలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతి బస్, లాం నరేష్, లీలా కృష్ణ, దొప్పలపూడి నరేష్, భార్గవ్, సంకూరు ప్రశాంత్, లాం మహేష్, జాలాది కిరణ్, సంకూరు శివాజీ, సింగంశెట్టి శ్రీను, గండి మోషే, జాలాది నాగేశ్వరరావు, కంచర్ల బాబురావు, మురళి, పద్యాల కమల నాటు, కంచర్ల రాజ్యం, రమాదేవి, వలపర్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో

టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో కుంచనపల్లిలోని టీడీపీ తాడేపల్లి మండల కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కానుగోలు కోటేశ్వరరావు, కంచర్ల రంగారావు, అరవపల్లి శ్రీనివాస్, బిరుదుగడ్డ రమేష్, దాసెట్టి అరుణ, కొలంటి మహేష్, పసుపులేటి అశోక్, గద్దం మురళీకృష్ణ, మెరుగుమాల నాగేశ్వరరావు, బుల్ల మరియదాసు, భూక్యా శ్రీనివాస్ నాయక్, కొలంటి మాణిక్యరావు, మన్నేం సత్యనారాయణ, తురక ఏలియా, అచ్యుత నాగలక్ష్మి, అమరా లక్ష్మి శివపార్వతి, కనపర్తి విజయకుమార్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో: పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ ఆధ్వర్యంలో అధికారులు, అంబేద్కర్ యూత్, గ్రామస్తులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, రేవేంద్రపాడు ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు, గద్దె శ్రీనివాస్, నక్కా చిరంజీవి, దేవరపల్లి మహేష్ బాబు, నూకతోటి రవి, జున్ను ఖాన్, పసుపులేటి వరదయ్య, పెర్లు వంశి, కంచర్ల గోపాల్, దాసరి బాబురావు, గరిక శీను, ఉన్నం బాబురావు, ఉన్నం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన రైలుపేటలో అన్న క్యాంటీన్ వద్ద శుక్రవారం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో బిర్యానీ, పెరుగన్నం ఏర్పాటు చేయడం జరిగింది. కార్మికులు, కర్షకులు సుమారు 150 మంది భోజనం చేశారని నిర్వాహకులు తెలియజేశారు.

పొన్నూరులో

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పొన్నూరులో స్థానిక ప్రజా నాట్యమండలి ఆఫీసు వద్ద ప్రజా నాట్యమండలి కళాకారులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గాయకులు ఘంటా రాజేంద్ర కుమార్ కిషోర్, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ పాడిన పాటలు సభికులను ఉత్తేజ పరచాయి.

భూ సమస్యలు రెవిన్యూ సదస్సులతోనే పరిష్కారం

విశాలాంధ్ర-మచిలీపట్నం : రైతులు భూమిపై ఉన్న సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకో వాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నం మండలం పరిధి గోపువాని పాలెం పంచాయితీలో ఆయన అధ్యక్షతన మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సు ఈనెల 6 నుంచి 8 వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని, ఈ రెవిన్యూ సదస్సుల్లో భూమి కొనుగోలు, దాన విక్రయం, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకొనుట కొరకు, పట్టా దారుడు మరణించిన ఎడల వారి వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట కొరకు ఈ సదస్సు బాగా ఉపయోగపడతాయన్నారు. సర్వే నెంబరు, సబ్ డివిజన్‌లలో తప్పులు ఉన్నచో వాటి సవరణ కొరకు, పట్టా భూములు ఇనాం భూమిగా నమోదు అయినచో సవరణ కొరకు, జాయింట్ ఎల్పిఎం విభజన, విస్తీర్ణములో వ్యత్యాసం ఉన్న ఎడల సవరణకొరకు, గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించుట కొరకు, నీటి తీరు డిమాండు సరిచేసుకొనుటకు, రెవెన్యూ శాఖకు సంబంధించి జీఎస్‌డబ్ల్యూఎస్‌లో గల 100 రకాల పౌర సేవలను ఉచితంగా వినియోగించుకొనుట మొదలగు సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. సర్పంచ్ చంద్ర లేఖ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ తలారి సోమ శేఖర్, డిప్యూటీ తహశీల్దార్ సత్య, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునిసిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలోని మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలను డిసెంబర్ 8వ తేదీలోగా పరిష్కరించాలి లేదంటే నిరవధిక సమ్మె చేపడతామని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ సమస్యలపై డిసెంబర్ 8వ తేదీలోగా పరిష్కరించాలి లేదంటే సమ్మెకు వెళ్తామని ఇప్పటికే అధికారులకు నోటీసు అందజేయడం జరిగిందన్నారు. ప్రధానంగా తమ వేతనాలను టెక్నికల్ & ఇలాంటి టెక్నికల్ వారికి రూ.29,200, రూ.24,500ఇవ్వాలన్నారు. 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. సీనియారిటీ ప్రాతిపదికన జీతాలు, హెచ్ఆర్‌పాలసీ అమలు చేయాలన్నారు. సమస్య లను తక్షణమే పరిష్కరించకుంటే డిసెంబర్ 8వ తేదీ నుంచి నీటి సరఫరా, వీధి దీపాలు నిలుపుదల చేసి సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరరావు గౌడ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఐదు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం

- కోటి అరవై లక్షలతో 8 గ్రామాలకు పక్కా డ్రైనేజ్.
- గ్రామాల్లోని పశువులకు 35 షెడ్లు మంజూరు.

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని 20 గ్రామాలకు అంతర్గత రహదారుల అభివృద్ధికై ఉపాధి హామీ పథకంలో ఐదుకోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని పశువుల షెడ్లకు సంబంధించి 35 షెడ్లు తిరువూరు మండ లానికి మంజూరు అయ్యాయన్నారు. నాలుగు గేదెల షెడ్లకు రూ.1.50 లక్షలు, ఆరు గేదెలషెడ్లకు రూ. 2.60 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎనిమిది గ్రామాలకు డ్రైనేజీ నిర్మాణంకు రూ.1.60లక్షల మంజూరు కాగా (ఒక్కొక్క గ్రామానికి 20 లక్షల చొప్పున మొత్తం కోటి 60 లక్షలు) కొమ్మిరెడ్డిపల్లి, చింతలపాడు, ఆంజనేయ పురం, ఎర్రమాడు, రోలుపాడి, వావిలాల, లక్ష్మీపురం, కాకర్ల, పంచాయతీలకు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళల భద్రత ప్రభుత్వ లక్ష్యం

హైకోర్టు జడ్జి జస్టిస్ జస్టిస్ కే.మన్మదరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మహిళల భద్రత ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్టిస్ కే.మన్మదరావు అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విజయవాడ బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద శుక్రవారం మహిళల సమానత్వం 1కె వాక్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై వివిధ రూపాల్లో జరుగుతున్న హింస ను అరికట్టటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు రాజ్యాంగంలో పొందుపర్చిన కఠినమైన చట్టాలను సరైన రీతిలో మహిళలు వినియోగించుకుని చట్టపరమైన హక్కులను పొందాలన్నారు. చిన్నారులపై జరుగుతున్న హింసపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. భారతీయ శిక్షాస్మృతి స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భారతీయ న్యాయ సంహితలో మహిళలపై జరుగుతున్న హింసను నివారించేందుకు మరింత కఠినమైన చట్టాలను రూపొందించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మిశ మాట్లాడుతూ మహిళల రక్షణకు జిల్లా యంత్రాంగం సమర్థ వంతంగా పని చేస్తోందన్నారు. ఎస్.రాజేంద్రప్రసాద్, జీ.నారాయణ రావు, కే.స్వరూపారాణి, ఏ.కుమార్, ఉషారాణి సత్యవతి, సంధ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: సూర్యారావుపేట సెక్షన్, మాచవరం సబ్ స్టేషన్, 11కేవీ దాసాంజనేయ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు నిర్వహణ నిమిత్తము శనివారం ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీయల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. **విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :** మాచవరం బీఆర్‌టీఎస్ రోడ్, కాన్సర్ హాస్పిటల్ ఏరియా, ఏలూరు రోడ్, నార్లవారివీధి, కుటుంబరావు వీధి, బుల్లెమ్మ వీధి, కాటూరివారి వీధి, దానయ్య వీధి, పోతినేని వారి వీధి, అక్కులతాతయ్య వీధి, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మాచవరం రైవస్ కాలువ కట్ట ఏరియా, పడవలరేవు బీఆర్‌టీఎస్ నుండి మాచవరం ఆంజనేయ స్వామి గుడి మధ్య ఉన్న ఏలూరు రోడ్ వైపు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

చంద్రాలలో రెవెన్యూ సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే రాము, రావి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: భూ సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన నిర్వహి స్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజానీకం సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలకు పరిష్కారం పొం దాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండలంలోని చంద్రాల గ్రామంలో రెవెన్యూ సదస్సు లను ఎమ్మెల్యే రాము శుక్రవారం ప్రారంభించారు. ముందుగా ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వర రావుతో కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము అనంతరం భూ సమస్యల అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తమ కష్టాలు తీరుస్తాడని నమ్మిన ప్రజలు సీఎం చంద్రబాబుకు మద్దతుగా నిలిచి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించారని ఎమ్మెల్యే రాము అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్ల డుతూ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు చాలా ఉపయోగ పడతాయని ఇంతటి మంచి అవకాశాన్ని గ్రామాల్లోని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ నేటి నుంచి ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండల ప్రత్యేక అధికారి చిరంజీవి, గుడివాడ ఆర్డీఓ బాల సుబ్రహ్మణ్యం, గుడ్లవల్లేరు తహసీల్దార్ లోకరాజు, గుడ్లవల్లేరు ఎంపీడీవో సారథి, చంద్రాల గ్రామ సర్పంచ్ అర్జునరావు, గ్రామ పెద్దలు అడుసుమిల్లి రామ మోహన్ రావు (చిట్టిబాబు), రెవెన్యూ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర- కూచిపూడి : భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం వాడ వాడలా నిర్వహించారు. కూచిపూడి సెంటర్లోనివిగ్రహం వద్ద మొవ్వ మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాగోలు రమేష్ బాబు కంచర్ల నిర్మల దంపతులు, కొప్పుల రాజేంద్ర, రవి, బండి సహదేవుడు, వి రవికుమార్, కూరపాటి బాలకృష్ణ, మాతంగి కిషోర్ తదితరులు పాల్గొన్నారు, అలాగే పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి సమన్వయకర్త, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ మొవ్వ మోహనరావుఆధ్వర్యంలో కూచిపూడి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మద్దాల నాగభూషణరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టాశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్‌వీఎస్ మాధవి, రాజా నీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం సుందరరావు పాల్గొన్నారు.

వాడ వాడలా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని వాడ వాడలా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం స్థానిక ఓ గీసు పేటలో శబరి వెల్లి కుల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి దళాయి అప్పారావు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. శబరి రెల్లి కుల కమిటీ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనందరం కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కరపాటి స్వామి, యర్రంశెట్టి శ్రీమన్నా రాయణ, వద్దాది నరేంద్ర, భూపతి శివ, ఎర్రం శెట్టి ఈసి, శీరంశెట్టి వెంకటేశ్వర రావు, లలిత కుమారి పాల్గొన్నారు.

లక్ష్మీ టాకీస్ సెంటర్‌లో : లక్ష్మీ టాకీస్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రామకృష్ణ నివాళులర్పించారు.

వైసీపీ కార్యాలయంలో : వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బోర్ర విఠల్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సామాజిక అసమానతల నిర్మూలనకు డా.బి.ఆర్. అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేయటమే కాకుండా అన్నివర్గాల ప్రజలు ఆత్మ గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్ర్యంతో జీవించాలనే ఆలోచనలతో రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనారాజు కొనియాడారు. మొగల్రాజ పురంలో బందులు దొడ్డి సెంటర్‌లో ఆయన ఆధ్వర్యంలో 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. స్వతంత్ర భారత దేశ రాజ్యాంగ నిర్మాత/ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బిఐ) స్థాపనలో కీలక పాత్ర పోషించిన/కుల వివక్షతో వున్న భారత్‌లో నిమ్న జాతుల కోసం పోరాడి అంటరానితనాన్ని పోగొట్టేందుకు, రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించిన మహనీయుడు సర్వం కోల్పోయిన మహ ఋషి ప్రపంచ మేధావి సంఘ సంస్కర్త,న్యాయ నిపు ణులన్నారు. స్థానిక నాయకులు పెనుగొండ శ్రీనివాస్, కార్పొరేటర్ మియాపూర్ అమర్నాథ్,పాకాలపాటి యేసు, కాపుదేశీ రాజేష్ (బుడ్డీ తుమ్మపూడి గాంధీ, పీతల చంటి, శంకర్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారతదేశ ప్రజలు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అందరికీ సమానత్వం, స్వేచ్ఛ-న్యాయం అందించే భారత రాజ్యాంగాన్ని అందించిన రాజనీతిజ్ఞుడు అని డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా విజయవాడ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ భారత జాతి చరిత్రలో మరువలేని ప్రభావాన్ని చూపిన రాజనీ తిజ్ఞుడు అన్నారు. అందరికీ సమానత్వం, స్వేచ్ఛ-న్యాయం అందించే భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడన్నారు. నిత్యం అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడారన్నారు. మరో ఏడిఆర్ఎం పి.ఇ.ఎడ్విన్ (మౌలిక సదుపాయాలు) మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలపై ఆలోచించి, పని చేసేందుకు ఈ రోజు మనకు మరో అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఆయన మన దేశంలోని గొప్ప మేధావులలో ఒకరు మాత్రమే కాదు, సామాజిక న్యాయానికి దూతగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు,రైల్వే సంఘాలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభలు ప్రారంభం

విశాలాంధ్ర పెదపారుపూడి : మండలంలోని భూషణ గుళ్ళ గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు ప్రారంభమైనట్లు మండల తహసీల్దార్ వై రంగారావు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ (పొలం) పరంగా రెండు, పొజి షన్ సర్టిఫికెట్స్ కొరకు రెండు, కుల్ధ్రువీకరణ పత్రం కొరకు మూడు, పెన్షన్ కొరకు ఒకటి, మొత్తంగా ఏడు అర్జీలు ఆ గ్రామస్తులు నుండి వచ్చాయని అన్నారు. మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎన్ నరసింహులు, రీ సర్వే డిటి సుందర్రావు, వీఆర్వో దానియేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర-తిరువూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతిలాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాకాదాని. లక్ష్మీనారాయణ, సెక్రటరీ గౌసుద్దీన్, సీనియర్ న్యాయవాదులు రాజవరపు శ్రీనివాసరావు, అత్తులూరి శ్రీనివాసరావు, గోగిరెడ్డి కృష్ణారెడ్డి, ఆనంద్ స్వరూప్, కనపర్తి రాంబాబు రావూరినాగరాజు పాల్గొన్నారు.

సదా మీసేవలో కృష్ణామిల్క్ : సత్యనారాయణ

విశాలాంధ్ర - బంటుమిల్లి : పాడి రైతుల కష్ట సుఖల్లో పాలుపంచుకుంటు సదా మీసేవలో మేమున్నామంటూ కృష్ణామిల్క్ యూనియన్ వెన్నంటి ఉంటుందని గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ అన్నారు. మండల పరిదిలోని మలపరాజుగూడెం పాల ఉత్పత్తి దారుల సహాయ సహకార సంఘం నందు పాడి రైతులకు బోనస్ పంపిణి కార్యక్రమం సంఘ అధ్యక్షులు పుప్పాల శ్రీ రామమూర్తి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమనికి గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామంలో ఉన్న 142 మంది పాల ఉత్పత్తి దారులకు రూ. రూ.96112ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ మేనే జర్ తోట సత్యనారాయణ మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు ఈశ్వర బాబు ఆధ్వర్య ంలో విజయవాడ విజయ డైరీ దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. మన గ్రామాలు మన రైతులు మన పాలు మన సంస్థ మన వినియోగదారులు అనే నినాదంతో మన పాడి రైతుల లాభాలు కోసం రైతుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వడానికి పాల ధరను బోనసును పెంచారన్నారు. పాల ధర బోనస్ తో కలుపుకుని కేజీ ఫ్యాట్‌నకు రూ.902లు ధర ఇవ్వటం జరుగుతుదని, ప్రకృతి విపత్తు వలన కలిగిన ఆర్థిక నష్టాలలో కూడా పాల ధరను పెంచడంతో పాటు వెల కట్టలేని పశు ఆరోగ్యం కోసం పశు వైద్య శిబిరాలుతో పాటు పశువులకు ఇన్సూ రెన్స్, పాడి రైతులకు ఎసీటీ ఇన్సూరెన్స్, కళ్యాణమస్తు, క్షీర బంధు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పాడి రైతుల కోసం ఆరోగ్య వైద్య శిబిరాలు, మంచి నాణ్యమైన బ్రీడెడ్ సెమెన్, నాణ్యమైన పశుదాణా, జలగ మందులు మినరల్ మిక్చర్ ,సూపర్ నేపియర్ గడ్డి కణుపులను రైతుల గడప వద్దకు ఇస్తూ పాడి పశువుల ఆరోగ్యమే పాడి రైతుల అభివృద్ధిగా భావించి ఈ సర్వీసులను ఇవ్వడం జరుగుతు ందన్నారు. సూపర్ వైజర్ చొప్పకట్ల వరప్రసాద్, వేతన కార్యదర్శి ధనుంజయుడు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

హోంగార్డుల విధులు కీలకం

- పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీసు శాఖలో హోంగార్డుల విధులు, సేవలు కీలకమని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు అన్నారు. శుక్రవారం సిఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో 62వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం పరేడ్ కమాండర్ హోంగార్డ్ ఎస్.సాయి నేతృత్వంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథా సీపీ రాజశేఖరబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హోంగార్డుల ప్లటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ హోంగార్డుల వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందన్నారు. దేశంలోనే 1946 సంవత్సరంలో ముంబాయిలో శాంతి భద్రత పరిరక్షణ కోసం సమాజంలో కొంత మందితో పోలీసు వారికి సహాయంగా డాక్టర్లు, ఉన్నత ఉద్యోగులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, దృఢ్ఢంతో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. 1963వ సంవత్సరంలో డిసెంబర్ 6వ తేదీన మన రాష్ట్రంలో అవిర్భవించిందన్నారు. ఆనాటి నుంచి ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారనితెలిపారు. సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తున్నారన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించారని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అనేక ఇతర శాఖలలో హోంగార్డులు అందిస్తున్న సేవలు అభినందనీయ మన్నారు. పోలీసు శాఖకు వెన్నుముకల నిలిచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషరేట్ పరిధిలో మొత్తం 998 మంది హోంగార్డులు ఉన్నారని, శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్, క్రైం, సీఐడీ, టాస్క్‌ఫోర్స్, పోలీస్ అంతర్గత భద్రత, పోలీస్ వాహనాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలందు భద్రత, అనేక టెక్నికల్ కేటగిరిలో పని చేస్తున్నారని అన్నారు. అగ్ని ప్రమాదాలు, వరదలు, కొవిడ్-19 వంటి అత్యవసర విపత్కరపరిస్థితులు ఏర్పడినప్పుడు, మతసామరస్యాన్ని కాపాడటం, ఆర్థిక, సామాజిక, సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఇవన్నీ హోంగార్డుల విధుల్లో భాగమే అన్నారు. 2025 సంవత్సరంలో పదవీకాలం పూర్తి చేసుకుని పదవీవిరమణ చేస్తున్న హోంగార్డులకు శాలువా కప్పి సత్కరించారు. హోంగార్డ్స్ తరుపున కమాండెంట్ టీ.ఆనంద బాబు, డీఎస్పీ కే.వీ.ఎస్.ఎన్.పరమేశ్వరరావు, హోంగార్డ్స్ ఆర్ఐ.సుధాకర్‌రెడ్డిలు పోలీస్ కమిషనర్ రాజ శేఖర బాబును సత్కరించారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ డీసీ పీలు గౌతమిషాలి, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్‌డీవీ. ప్రసాద్, హోంగార్డ్స్ కమాండెంట్ ఆనందబాబు, ఏడీసీపీలు జి.రామకృష్ణ, 300 హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిఘనంగా నిర్వహించారు. శుక్రవారం తుమ్మలపల్లి కలక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్. అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జగదీష్ కుమార్ మాట్లాడుతూ "బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" 15వ తేదీన ఏప్రిల్ 2002లో స్వర్గీయ బళ్ళారపు రాజారావ్ , 11 మంది ట్రస్టీలతో ప్రారంభించారన్నారు. ఈ సంఘ సంస్కర్త దృష్టిలో ఎస్సి ఎస్టీ లలోని పేదరికముతో మగ్గుతున్న వారికి ఆర్థిక సాంఘీక పరిస్థితులను పురోగమించడానికి కావలసిన సహాయ సదుపాయాలను నెలకొల్పే ప్రధాన భూమికగా ఎంచుకున్నామన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించి, అనేక దేశాల రాజ్యాంగాలను చదివి వడపోసి భారతదేశానికి ఒక ఉత్తమమైన మౌళిక రాజ్యాంగాన్ని రచించడంలో మూలపాత్రను పోషించారని తెలిపారు. కొన్ని వర్గాలు (కులాలు) రిజర్వేషన్లు ఉపయోగించుకొని బలపడి, ఒకరి నొకరు దూషించుకొంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం. సుబ్రహ్మణ్యం, కందుల సుధాకర్, నత్త బాలాజీ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

"పోలీస్ వెల్ఫేర్ డే"21 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ వెల్ఫేర్ డే 21 ఫిర్యాదులు అందాయి. శుక్రవారం విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం జరిగింది. పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు పోలీస్ సిబ్బంది, సర్వీసులకు సంబంధించి వివిధ సమస్యల పై వచ్చిన 21 ఫిర్యాదులు స్వీకరించారు. సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నపించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, పోలీస్ సంక్షేమం దృష్ట్యా నిర్వహించే ఈ పోలీస్ వెల్ఫేర్ కార్యక్రమాన్ని అవసరం ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీపీ రాజశేఖరబాబు తెలియజేశారు.

NEWSPAPER ADVERTISEMENT

Before the Central Government Registrar of Companies, Vijayawada

In the matter of sub-section (3) of Section 13 of Limited Liability Partnership Act, 2008 and rule 17 of the Limited Liability Partnership Rules, 2009.

In the matter of the Limited Liability Partnership Act, 2008, Section 13 (3) AND In the matter of M/s. Mayukha Builders & Developers LLP having its registered office at D.No. 54-18-37/4, Govt. ITI College Road All India Radio Colony, Vijayawada, Andhra Pradesh, India - 520008 Petitioner.

Notice is hereby given to the General Public that the LLP proposes to make a petition to Registrar of Companies, Vijayawada, Andhra Pradesh, under section 13 (3) of the Limited Liability Partnership Act, 2008 seeking permission to change its Registered office from the state of "Andhra Pradesh" to the state of "Telangana.".

Any person whose interest is likely to be affected by the proposed change of the registered office of the LLP may deliver or cause to be delivered or send by Registered post of his/her objections supported by an affidavit stating the nature of his/her interest and grounds of opposition supported by an affidavit to the **Registrar of Companies, Vijayawada, Andhra Pradesh**, within 21(twenty one) days from the date of publication of this notice with a copy to the petitioner LLP at its registered office at the address mentioned above.

For and on behalf of
M/s.Mayukha Builders & Developers LLP
Sd/- Karunakara Rao Dasari
(Designated Partner)
Address:Plot No. 41, Road No. 71, Navanirman Nagar Colony, Near Jubilee Hills Public School, Shaikpet, Hyderabad, Telangana - 500033

దస్తావేజులు పోయినవి

ఎన్.టి.ఆర్. జిల్లా విజయవాడ టౌన్ గద్దెవారి చేలు దగ్గర వినాయక నగర్, 4వ లైను డోర్ నెం. 21-20/2-258/998 కాపురస్తులైన **నందిగం మంగపతి రావు కుమారుడు నందిగం ధన కోటేశ్వరరావు వారి తల్లి వెంకట రత్నం** గారి పేరుమీద ఉన్న స్థలము పత్రములు **డి. 4-12-2024** తమ స్వగృహం నుండి గుణదల ఉలవచారు కంపెనీ మీదుగా వెళుతుండగా సదరు **డాక్యుమెంట్ నెం. 1702/1982** గల దస్తావేజులు హోండా యాక్టివా బైక్‌మీద తగిలించిన కవరు జారిపడిపోయినది. కావున ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన వారు ఈ ఫోన్ నెంబరుకు ఫోన్ చేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును. **ఫోన్ నెం. 9848033514.**

భావితరాలకు స్ఫూర్తిప్రదాత

డాక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : భారత రాజ్యాంగ నిర్మాత డా॥ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు జగ్గయ్యపేట పట్టణంలో సత్యనారాయణపురం బజార్లో సాయిబాబా గుడి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారన్నారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు.బిసమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలని అన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర - చల్లపల్లి : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సు జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత కొన్నేళ్ళ నుంచి పెండింగులో ఉన్న రెవెన్యూ సమస్యలకు ఈ వేదిక ద్వారా శాశ్వత పరిష్కారం చూపించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. సదస్సులో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్.సీ. అనంత కుమార్, ఎంపీపీ కోట విజయ రాధిక, తహసీల్దార్ వనజాక్షి, ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఆర్ఐ కృష్ణమోహన్, వీవో జీ.సాయిసింధు, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, వీఆర్ఓలు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - ఉయ్యూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం పరిశీలించారు. ఉయ్యూరు మండలంలో సాయిపురంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించి ఏ సమస్య లపై అర్జీలు వస్తున్నాయి, వాటిని ఆన్లైన్ చేశారా లేదా, అర్జీదారులకు ఫిజికల్ రసీదు ఇచ్చారా లేదా అని కలెక్టర్ స్వయంగా ఆరా తీశారు. రెవెన్యూ సదస్సు గురించి ముందుగా గ్రామంలో కరపత్రాల ద్వారా తెలియజేశారా లేదా కూడా పరిశీలించారు. గ్రామంలో ధాన్యం సేకరణ విషయంలో

రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు వెంబడి ఆరబెట్టిన ధాన్యం కల్లాం వద్ద ఆగి, రైతు లతో మాట్లాడి ధాన్యం సేకరణలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉయ్యూరు తహశీల్దార్ సురేష్ కుమార్ వెంట ఉన్నారు.

ఘనంగా హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

- మృతిచెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో 62వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావుకు పెరేడ్ కమాండర్ కె. చంద్రశేఖర్ గౌరవ వందనం సమర్పించి పెరేడ్ నిర్వహించాలని కోరారు. పెరేడ్ వీక్షించడానికి ఏర్పాటు చేసి ప్రత్యేక వాహనంలో ఎస్పీ పరేడ్ ప్లటున్లను పరిశీలించారు. కవాతు ద్వారా ప్రతి సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. ఎస్పీ గంగాధర రావు మాట్లా డుతూ కృష్ణాజిల్లా హోంగార్డు లందరికి 62వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిస్వార్ధ సేవయే మా దృఢ సంకల్పమని, మీరందరూ నిష్కామ సేవ చేస్తున్నా రని, స్వచ్ఛంద సేవా సంస్థల్లో మీరందరూ భాగస్వాములై సమాజ సేవలో, శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసు లతో కలిసి పని చేయడం నిజంగా గొప్ప విషయమని, అదృష్టంగా భావించాలన్నారు. 2024 సంవత్సరం నందు మరణించిన హోంగార్డు కుటుంబాలకు హోంగార్డు సంక్షేమపథకం ద్వారా మట్టిఖర్చులు రూ. 30 వేలు, వన్ డే కాంట్రి బ్యూషన్ సుమారు రూ. 4,50.000లు, ఎక్స్ గేషియా రూ.5 లక్షలు, సెంట్ర ల్ వెల్ఫేర్ ఫండ్ రూ. 15 వేలు, యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్ బ్యాంకు ద్వారా రూ. 30 లక్షలు, పిల్లల చదువులకు రూ. 2 లక్షలు, పిఎంఎస్‌బివై రూ. 2 లక్షలుఇవ్వబం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం మరణించిన హోంగార్డులకు బి. రఘు బాబు, ఎండి భాషా, అబ్దుల్ వహీద్, కె. పోతురాజు, కె. కృష్ణ, డి. చంద్ర శేఖర్ లకు పై బెనిఫిట్లు అందుతా యన్నారు. సమాజ సేవలో హోంగార్డులు అహర్నిసలు పనిచేస్తు న్నారన్నారు. ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి లక్ష్మీటాకీస్ సెంటరు వరకు తిరిగి పోలీస్ కార్యాలయం వరకు కొనసాగించారు.

చిట్టినగర్‌లో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ పగిడిపల్లి ప్రభు చరణ్, దాసరి చరణ్ తేజ్, పగిడిపల్లి శంకర్, కొలకాని నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం టేనర్ పేట చిట్టినగర్ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ పేదలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. పశ్చిమ నియోజక వర్గ ఎస్సీ సెల్ నాయకులు వివిధ డివిజన్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 68వ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్‌రావ్‌రాంజీ అంబేద్కర్ 68వ వర్ధంతి దళితహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణ లంక చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణంరెడ్డి భవన్ వద్ద డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 18వ డివిజన్ సీపీఐ కార్యదర్శి అంబటి పూడి మోహన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా దళిత హక్కుల పోరాట సమితి నగర అధ్యక్షులు సంగుల పేరయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం 17వ డివిజన్ సీపీఐ కార్యదర్శి సయ్యద్ సుభానీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేరయ్య మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించి ఈ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరాకుల స్టాలిన్, పాశం ఆంజనేయులు, షేర్ నజీర్, వేముల శ్రీను, ఛీకుర్తి కేశవనారాయణ, మహంకాళి జగన్నా ధం, మేడెబోయిన వెంగళరావు, నడింపల్లి అచ్చిబాబు, చింతగుంట గాబ్రి యేల్ కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

22న వృద్ధుల సంక్షేమ సంఘం వార్షిక వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ: కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 22వ తేదీ విజయవాడ సిద్దార్ధ అకాడమి ఆడిటోరియం నందు జరుగను న్నాయని, ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోతు కూరి వెంకటేశ్వరరావు అన్నారు. వార్షికోత్సవ నిర్వహణ ఆహ్వాన కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక నగరంలోని కార్యాలయంలో వేమూరు బాబా రావు అధ్యక్షతన జరిగింది. వృద్ధుల సమస్యలు పరిష్కారం సంక్షేమం కోసం ఏర్ప డిన సంఘమని గుర్తు చేశారు. 22వ తేది ఆదివారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి, బాల వీరాంజనేయులు, జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మె ల్యేలు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని, వివిధ రంగాల్లో నిష్ణాతులైన వృద్ధులకు సత్కారం జరుగుతుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య శిబిరం ఉంటుందని వివరిం చారు. దీని కోసం ప్రత్యేక సావనీర్ తీసుకువస్తున్నామన్నారు. ఫిబ్రవరి 22,23 లలో జాతీయ మహాసభలు రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్ పూర్‌లో జరుగనున్నాయన్నారు. అసోసియేషన్ ప్రతి నిధులు జాస్తి విజయ్ భూషణ్ కుమార్, రాఘవేంద్ర రావు, కేవీ సుబ్బారావు, దేవినేని మధుసూదనరావు, హనుమంతరావు, నాగులపల్లి భాస్కరరావు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పట్టణంలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.అర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన నివాళులు అర్పించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని ఘననివాళులర్పించారు.

భూ సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రామాలలో రెవిన్యూ శాఖలో పరిష్కారం కాని రైతు భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.శుక్రవారం మర్రివాడ గ్రామంలో మొదటి రోజు రెవిన్యూ గ్రామ సభ నిర్వహించారు. తహశీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ రెవిన్యూ సభలలో ప్రజలు భూ, సర్వేసు సమ స్యలు పరిష్కారానికి అర్జీలు ఇవ్వాలని ముఖ్యంగా భూ వివాదాలు మ్యుటేషన్లు ఇతర సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని వచ్చిన అర్జీలు సమగ్ర పరిశీలన వాటిని పరిష్కరించే దిశగా లబ్దిదారులకు సమాచారం అందిస్తామన్నారు. సర్వేసులకు సంబంధించిన 12 అర్జీలు వచ్చాయని వాటిని పరిశీలించామని తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి.ఫ్రాన్సిస్ నోల్ అధికారి ఫణి దుర్గేట్టి డిటి ఏసుపాదం విఆర్ఓ కే. హేమ సర్వేయర్లు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారత్ ఎలక్ట్రానిక్స్‌కు కావ్య ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం లోని ఇంజనీరింగ్ కళాశాలలో నవంబరు 21వ తేదీన ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల నుండి దాదాపు 350 మంది విద్యార్థులు హాజరయ్యారు. కాగా మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల నుండి బెల్ కంపెనీ ట్రైనీ ఇంజనీర్‌గా సి. కావ్య ఎంపికైనట్లు భారత్ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులు శుక్రవారం తెలియజేశారు. కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఆర్. విజయకుమారి వర్సిటీ అధికారులకు తెలియజేశారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు, రెక్టార్ ఆచార్య ఎం. బసవేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె. శోభన్ బాబు వర్సిటీ నుండి ఎంపికైన సి. కావ్యకు అభినందనలు తెలిపారు.

మొవ్వ మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎంపిక శుక్రవారం మొవ్వ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. అధ్యక్షునిగా కల్లేపల్లి వెంకట సోమేశ్వర రావు (మొవ్వ), ప్రధాన కార్యదర్శిగా కె సందీప్ రెడ్డి (పెదముత్తేవి), కోశాధికారిగా జన్ను దేవచంద్రరావు (వేములమడ), ఉపాధ్యక్షుడిగా పి.ఎన్. శ్రీనివాసరావు (పద్దారాయుడు తోట), కార్యదర్శిగా లోయ వెంకట నాగ కళావతి (యద్దనపూడి) ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఈఎన్నికలు కోసూరు గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి ఎం.ఎన్.ఎస్ .మూర్తి,మంత్రిపాలెంగ్రేడ్ వన్ కార్యదర్శి హనుమాన్ గౌడ్ పర్యవేక్షించారు.

డా.అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్‌కు శుక్రవారం పలువురు దళితసంఘాల నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 68వ వర్ధంతిని పురస్కరించుకుని, స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేశారు. దళిత, బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కొండా రాజ్‌కుమార్, సభ్యులు గొర్రె లాజరస్, వి.నాగరాజు, ఎం.జ్ఞాన రత్నం, ధనరాజు, సూరిరాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలోనాయకులు ముంగా జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

యలమర్రు పిఎసిఎస్‌లో ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర పెదపారుపూడి: మండలంలోని యలమర్రు పిఏసిఎస్ సొసైటీలో రైతుల వద్ద నుండి 1318, 1262, అనే వరి రకం ధాన్యం 46,130 (40 కేజీల) బస్తాలు రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆ సొసైటీ కార్యదర్శి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. సొసైటీ సిబ్బంది స్వరాజ్యలక్ష్మి, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిద్దాం

కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ దేశ ప్రగతికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకు న్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయటంతో పాటు మహోన్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

100 రోజుల ప్రణాళిక పురోగతి నివేదిక ఇవ్వండి

- జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 11-12 తేదీల్లో నిర్వహించ నున్న జిల్లా కలెక్టర్ల సమావేశం కోసం జిల్లాలో వంద రోజుల ప్రణాళిక పురోగతి నివేదికలు సమర్పించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక పాలసీ, ఫించన్ పంపిణీ, మద్యం పాలసీ, అన్నా క్యాంటీన్లు, సాగునీటి పథకాలు, రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్, రోడ్ల మరమ్మతులు వంటి అంశాలకు సంబంధించిన వివరాలు రేపట్లోగా అందిం చాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగుపరచాలని, రానున్న రోజుల్లో జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగుపరచడంలో నిమగ్నమవ్వాలని సంక్షేమ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాలి కల హాస్టళ్లపై దృష్టి సారించాలన్నారు. హాస్టళ్లలో బాలికలకు అత్య వసరమైన వసతులను కల్పించేందుకు, వాటి మరమ్మతులకు అవసరమయ్యే ఖర్చుల వివరాలను అందించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, సీపీవో జి.శ్రీనివాస్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

7న ఆచార్య ఈశ్వరరెడ్డికి తుమ్మల సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అరసం నిర్మాత, అమరజీవి తుమ్మల వెంకట రామయ్య సాహితీ పురస్కారం-2024 సంవత్సరానికి యోగి వేమన విశ్వవిద్యా లయం తెలుగు అధ్యాపకుడు, ఆంధ్రప్రదేశ్ అరసం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యుడు ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డికి ఇస్తున్నట్లు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7న సాయంత్రం అరసం ఆధ్వర్యంలో గుంటూరు పుస్తక మహోత్సవ ప్రాంగణంలో జరిగే సత్కార సభలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి.హరనాథ రెడ్డి ఈశ్వర రెడ్డిని రూ.5 వేల నగదు, శాలువా, జ్ఞాపికతో సత్కరిస్తారు. సభకు అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహిస్తారు. సమాజం మొద లగు కవిత్వ, విమర్శ గ్రంథాలను ప్రచురించారు. 80కి పైగా జాతీయ, అంత ర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు.యోగి వేమన విశ్వ విద్యాలయ అధ్యాపక సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగానూ కొనసాగుతున్నారు.

మానవ హక్కుల ప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవ హక్కుల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ అణగారిన కులాల కోసం..అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం మహొన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఆ రాజ్యాంగం వలననే దళిత బహుజన గిరిజన వర్గాల ప్రజలు కొంతమేర్కైనా ఉద్యోగ, రాజకీయ రంగంలో ముందున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు గ్రామ స్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాధు మాల్యాద్రి, గంటా ప్రభుదాస్, షేక్ ఖాజావలి, సిఖా సురేష్, సుధాకర్. పాటిబండ్ల కోటేశ్వరరావు, దేవా, నల్లపు నీలాంబరం, తదితరులు పాల్గొన్నారు.

నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలని అన్ని వర్గాల ప్రజలు సమాన అవకాశాలతో సమైక్యంగా జీవించాలనే మహోన్నత ఆశయాలతో రాజ్యాం గాన్ని రూపొందించడానికి తీవ్రమైన కృషి చేసిన చిరస్మరణీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సీపీఐ నాయకులు డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప నివాళులర్పిం చారు. భారతరత్న బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక 34వ డివిజన్ లోని సీపీఐ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాయప్ప మాట్లాడుతూ అన్నివర్గాలు, అన్ని జాతులు సమైక్య పోరా టాల ఫలితంగా సాధించుకొన్న స్వాత ంత్ర్యం కొంత మంది కబంధ హస్తాలలో చిక్కుకు న్నదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవటం ప్రజాస్వామ్య భారత దేశం విలువలతో విరాజిల్లు తుందని ప్రజలు చైతన్యవంతం కావాలన్నారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి కాళ్లచిన్నప్ప, కాళ్ల ప్రకాశరావు, సీహెచ్. వెలంగణమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్వీ యూనివర్శిటీ ప్రొఫెసర్ పై దాడులు సిగ్గుచేటు

- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయి కుమార్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : డా. బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ కృష్ణ యూనివర్శిటి శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం జరిగిన కార్యక్రమంలో ఎం. సాయి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనివర్శిటీ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్, ప్రొఫెసర్ బ్రహ్మ చారి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం సాయి కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ "బోధించు, శోధించు, సమీకరించు" అని నినాదం చేసారని, అన్ని వర్గాల హక్కుల కోసం రాజ్యాంగం వ్రాయబడిందని, నేడు పాలకులు, ఆర్ ఎస్ ఎస్ హిందూత్వ శక్తులు వారి స్వార్థం కోసవ వాడుకుంటున్నార న్నారు. అన్యమత ప్రచారం సాగుతుందని, తప్పుడు ప్రచారం చేస్తూ మతోన్మాద గూండాలు విశ్వ విద్యాలయం లోకి చొరబడి ప్రొఫెసర్ పై దాడులకు దిగడం సిగ్గు చేటని, ఈ ఘటనలో న్యాయ విచారణ జరిపి నిందితుల్ని శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏ ఐ ఎస్ ఎఫ్ నిరంతరం ముందుంటుందని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో కుల, మత రాజకీయాలు, నివారించాలని, రాజ్యాంగ లక్ష్యాలు పరిరక్షించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్ అన్నారు. స్థానిక రుద్రవరంలో ఉన్న గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఆశయాలు ఎంతో ఉన్నతమైనవని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యా యులపై గౌరవబావంతో వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కార్యదర్శి సాధిక్ బాబు, యూఇవర్శిటీ నాయకులు ఝాన్సీ, గీత, సూరజ్, యువరాజ్ నాయకులు క్రాంతి కుమార్, బోధన సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర కులగణన జరపాలి

- కేంద్ర మంత్రి పెమ్మసానికి బీసీ నేతల విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈసారి నిర్వహించే జనగణ నతో పాటే సమగ్ర కులగణన జరపాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను, మంగళవారం ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని ఆంధ్ర, తెలంగాణ ఓబీసీ ప్రతినిధి బృందం కలిశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పార్లమెంటులో చట్టం చేయాలని కోరారు. అనాదిగా అణగారిన వర్గాలుగా ఉన్న ఓబిసిల సమగ్ర అభివృద్ధి తోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని, భవిష్యత్తులో భారత్ ను ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా కేంద్ర ప్రభుత్వం తీర్చిదిద్దాలంటే, ముందుగా ఈసారి జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాల్సి ఉందన్నారు. ముున్ముందు ఓబీసీలకు వారి జనాభా దామాషా మేరకు విద్య-ఉద్యోగాలతో పాటు చట్టసభలు,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నా, బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించుటకు ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నా, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పరిచి వివిధ ఆర్థిక పథకాల ద్వారా విధానపర రాయితీలు ప్రకటించాలన్నా, మహిళా రిజర్వేషన్ చట్టంలో బీసీ మహిళకు సబ్ కోటా నిస్తూ సవరణ చేయించాలన్నా, ఓబీసీల సాధికారితకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నా తప్పనిసరిగా సమగ్ర కులగణన జరపాల్సిందేనన్నారు. అందుకే ఈసారి జనగణలలో ప్రత్యేక ఫార్మేట్ తో ఓబీసీ కులం కాలం పెట్టి దేశంలోని అన్ని కులాల జనాభా వివరాలను లెక్కించాలన్నారు. అందుకోసం దేశంలోని అన్ని ఓబీసీ సంఘాలు సంయుక్తంగా మహా ధర్నా జరిపి అఖిలపక్షాలకు ఈ అంశంపై తమ విజ్ఞాపనల నిచ్చే దాంట్లో భాగంగా, మంత్రి పెమ్మసానికి తమ నేతృత్వంలోని బీసీ నాయక బృందం కలిసి, ఓబిసి ల సమస్యలను తెలియజేశామని శంకరరావు, జాజుల ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాయలసీమ ప్రధాన కార్యదర్శి రఘుపతి, జ్ఞాన జగదీష్, విక్రమ్ గౌడ్, శ్రీనివాస్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మోకీలు మార్పిడి అనంతరం రోగి సంతృప్తే ప్రదానం

- ఐఓఏ సదస్సులో డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అత్యంత ప్రాచుర్యం పొందిన మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స అనంతరం రోగి సంతృప్తికరంగా ఉండడం అనేది వైద్యుడి ప్రధాన కర్తవ్యంగా ఉండాలని ప్రముఖ కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు, సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి అన్నారు. మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించడం అనేది ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న సమయంలో ఆపరేషన్ తరువాత రోగి అస్థిర త్వంకు గురికాకూడదన్నారు. శుక్రవారం బెంగళూరులో జరిగిన 69వ ఇండి యన్ ఆర్థోపెడిక్ జాతీయ సదస్సు(ఐఓఏ కాన్)లో 'ఇన్స్టబిలిటీ ఆఫ్టర్ టికెఆర్' అనే అంశంపై డాక్టర్ నరేంద్ర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాతీయ వ్యాప్తంగా 6వేల మందికి పైగా ఎముకలు కీళ్ల వైద్య నిధులు ఈ సదస్సుకు హాజరు. ఈ సందర్భంగా డాక్టర్ బూసిరెడ్డి మాట్లాడుతూ మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స తరువాత అతి కొద్దిమంది మాత్రం తరచూ కొన్ని సమస్యలను వ్యక్తపరుస్తున్నారని, దీనిపై తన పరిశోధన, పరిశీలన సుదీర్ఘకాలం కొనసాగిందన్నారు. మోకీలు మార్పిడిలో ఇంప్లాంట్‌ను అమర్చడం, అవసరం మేరకు ఎముకను కట్ చేయడం అనేది ప్రధాన భూమిక పోషిస్తున్న నేపథ్యంలో వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రోగి శరీరతత్వంపై కూడా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ నరేంద్ర రెడ్డి వెల్లడించారు.

కోటేశ్వరరావు సేవలు అబునందనీయం



విశాలాంధ్ర - మోపిదేవి : కోటేశ్వరరావు సేవలు అభినందనీయం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మోపిదేవి మండలం పెదప్రోలులో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం పక్కన దాత, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు కూరపాటి వెంకట నాగ కాంత కోటేశ్వరరావు - ఉమాదేవి ఆర్థిక సహాయం రూ.33 లక్షలతో నూతనంగా నిర్మించిన దేవస్థాన అర్చకుని కుటుంబ వసతి గృహాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించి దేవాదాయ శాఖకు అప్పగించారు.

జస్ట్ డయల్ ఆధునిక పరిష్కారాలతో అభివృద్ధి చెందుతున్న ఎంఎస్ఎంఈలు

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : కృష్ణా జిల్లాకు చెందిన ఎంఎస్ఎంఈలు తమ పరిధిని విస్తరింపజేస్తున్నందున, చాలా మంది పారిశ్రామికవేత్తలు కస్టమర్‌లతో కనెక్ట్ అవ్వడానికి, లీడ్‌లను రూపొందించడానికి వారి వ్యాపారాలను పెంచుకోవడానికి జస్ట్‌డయల్ సేవలను ఉపయోగించుకుంటున్నారు. సమగ్ర డిజిటల్ మద్దతును అందించడం ద్వారా, జస్ట్‌డయల్ స్థానిక సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా మారింది, సవాళ్లను అధిగమించడా నికి మరియు స్థిరమైన వృద్ధిని సాధించడానికి వీలు కల్పిస్తుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత సవాలుగా ఉన్న కోవిడ్ -19 కాలంలో కూడా, జస్ట్‌డయల్ నా వ్యాపారాన్ని నిలబెట్టే స్థిరమైన లీడ్‌లను అందించిందన్నారు. వారి కస్టమర్ సపోర్ట్ ఈఎంఐ చెల్లింపు ఎంపిక గొప్ప సహాయంగా ఉన్నాయన్నారు. థమన్ కూలర్స్ యజమాని మేకా శ్రీకాంత్, వ్యాపార విస్తరణకు జస్ట్‌డయల్ కీలకంగా మారిందన్నారు. ఆయన మాట్లాడుతూ "ప్రారంభంలో, నాకు చాలా తక్కువ ఆర్డర్‌లు వచ్చాయన్నారు. జస్ట్‌డయల్ నుండి లీడ్‌ల యొక్క స్థిరమైన ప్రవాహం దృశ్యమానత సమీప ప్రాంతాల్లోని కొత్త బ్రాంచ్ లకు విస్తరించడానికి నాకు తోడ్పడింద న్నారు. ఇప్పుడు పెరుగుతున్న పనిభారాన్ని నిర్వహిస్తున్న నలుగురు కార్మికుల బృందం ఉందన్నారు. జస్ట్ డయల్ నా వ్యాపారానికి ఒక మలుపుగా ఉంది, నేను వారి ప్లాట్‌ఫారమ్‌కి తరచుగా సూచిస్తానన్నారు.

పారాషూట్ అలోవేరా తో పెళ్లి వేడుకకు సిద్ధంగా ఉండే శిరోజాలను పొందండి

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: పెళ్లి వేడుకలకు సిద్ధంగా ఉండే శిరోజాలను పారాషూట్ అలోవేరా తో పొందవచ్చని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.సంగీత్, మెహెందీ, గ్రాండ్రిసెప్షన్ వంటి కార్యక్రమాల నేపథ్యంలో మీరు మీ శిరోజాలను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పారాషూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరాఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్,కోకోనట్ బెస్ట్ హెయిర్ ఆయిల్ పోషణనుమిళితం చేసి చిపిరిని నియంత్రించడానికి, మీ జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డులేని సరళమైన ఎంపికన్నారు.అలోవెరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్యొక్క ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగాచొచ్చుకుపోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. (డిస్‌క్లెయిమర్- బేసిస్టెక్నికల్ స్టడీ). అది మీ జుట్టును మృదువుగా చేస్తుందన్నారు. అలోవెరా మీ జుట్టు యొక్క మొత్తం ఆరోగ్యాన్నిమెరుగుపరచడానికి ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందిందన్నారు. దాన్ని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క తీవ్రమైన పోషణ, అలోవెరా కండిషనింగ్ప్రయోజనాలు చిపిరిని నియంత్రించడంలో మీకు సహాయపడతాయి. నిర్వహించదగిన జుట్టు ఏర్పడుతుందన్నారు.

శామ్‌సంగ్ ఎడ్జ్ సీజన్ 9 విజేతల ప్రకటన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్‌సంగ్ వార్షిక ఫ్లాగ్‌షిప్ క్యాంపస్ ప్రోగ్రామ్ ఎడ్జ్ (ఎంపవరింగ్ డ్రీమ్స్ గెయినింగ్ ఎక్సలెన్స్) 9వ ఎడిషన్ విజేతలను ప్రకటించారు. ఈ సంవత్సరం, టాప్ టైర్ బి స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజీలు, డిజైన్ స్కూళ్లతో సహ 40 ప్రముఖ క్యాంపస్‌ల నుండి 15 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురుగ్రామ్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో కార్యక్రమంలో శామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ అండ్ సిఇఒ జెబి పార్క్, శామ్‌సంగ్ ఇండియాలోని ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎక్స్ఎల్ఆర్ఐ జంషెడ్‌పూర్‌కి చెందిన ఆర్‌ఎస్పీ టీమ్ సీజన్ 9లో జాతీయ విజేత టైటిల్‌ను కైవసం చేసుకుంది. ప్రాంజలి భాటియా, సిద్ధార్థ ద్వివేది, రోహన్ భరద్వాజ్ రూ. 4,50,000 నగదు బహుమతిని, శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు, శామ్‌సంగ్ నుండి ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్‌లను పొందారు.

అంబేద్కరికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్, విజయవాడ నందుకాంగ్రెస్ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఘనతను కీర్తించారు.ఈ కాంగ్రెస్ నాయకులు వి.గురునాథం, కొలనుకొండ శివాజీ, బైపూడి నాగేశ్వర రావు, నరహరశెట్టి నరసింహారావు, అన్సారి, పీటర్ జోసెఫ్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యలు పరిష్కారిస్తా:డిటీ ఓ.

విశాలాంధ్ర-కంచికచర్ల: పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు సానె రామ్మోహన్ రావు అధ్యక్షతన శుక్రవారం సమాజం జరిగింది జరిగింది.ఈసమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన యన్ టి ఆర్ జిల్లా ట్రెజరీ అధికారి శ్రీ ఏ రవి మాట్లాడుతూ పెన్షనర్స్ ఏ సమస్యలైతే నాదృష్టికి తెచ్చారో వాటిని పరిష్కరిస్తానని,కొన్ని సమస్యలు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఏదైనా సమస్య ఉంటే పెన్షనర్సు నన్ను కలుసుకోవచ్చుఅని,వారి అరియర్స్ బిల్లులు ఆలస్యం లేకుండా చూస్తా నని హామీ ఇచ్చారు.పెన్షనర్స్ సమ స్యలు నాకు తెలుసని,వారికి అనేక అనారోగ్య సమస్యలుంటాయనీ హాస్పిటల్ ఖర్చు ఎక్కువ ఉంటుందనీ ఆవిషయం నాకు తెలుసని అన్నారు. నందిగామ యస్ టి ఓ కాకాని నాగేశ్వరరావు మాట్లాడుతూ కంచిక చర్ల లోని పెన్షనర్స్ అందరూ నాకు బాగా పరిచయం అని, నాతో వారికి ఏపని కావాలన్న నిర్భయంతరంగా వచ్చి చేయించుకోవాలని అన్నారు. కంచికచర్ల యస్ టి. ఓ క్రిష్ణారావు మాట్లాడారు.ఈసమావేశంలో ముండ్ల పాటి పోతరాజు, చలసాని నాగేశ్వర రావు, పెద్దినీడి కోటేశ్వరరావు,సిహెచ్ స్వర్ణలత ఇతరులు పాల్గొన్నారు.

మృదంగ విద్వన్మణి నాగలక్ష్మికి ఘన సన్మానం

విశాలాంధ్ర -విజయవాడ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, సంగీత సామ్రాట్ ఎమ్మెస్ బాలసుబ్రహ్మణ్యశర్మ, కెవి బ్రహ్మానందం కళా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కౌతా పూర్ణానందం కళావేదికపై శుక్రవారం సాయంత్రం మృదంగ విద్వన్మణి మండపాక నాగలక్ష్మికి ఘన సన్మానం జరిగింది. అతిథులుగా గోళ్ళ నారాయణరావు, ఎంవై శేషరాణి, ఓలేటి వెంకట సుబ్బారావు, ఎస్సిహెచ్ బుచ్చయాచార్యులు మార్దంగికురాలు నాగలక్ష్మి వాద్య ప్రతిభ గూర్చి ప్రసంగించారు. చింతకాయల చిట్టిబాబు, కె.వి బ్రహ్మానందం పర్యవేక్షించారు. తదుపరి అదితి ప్రహ్లాద్ ల గాత్ర సంగీత కచేరి జరిగింది. అఠాణా రాగంలో సకల గ్రహ బల నీనే, పంతువరాళి రాగంలో రఘువర, దర్బారీకానడ గోవర్ధన గిరిధార, కృష్ణ నీ బేగానే రారో వంటి పలువురు వాగ్గేయకారుల కృతులను రాగం, స్వరకల్పనలలో చక్కని మనోధర్మంతో ప్రతిభాన్వితంగా గానం చేసి వినిపించి స్వర సుధనుపంచారు. వయోలిన్ తో పాలపర్తి నాగేశ్వరరావు, మృదంగంతో చిరంజీవి కె అరవింద్ లు రక్తిగా నిండుగా సహకరించారు. వ్యాఖ్యాతగా పూర్ణచంద్రిక వ్యవహరించారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బావాజీ పేట వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చిన్నం రామకృష్ణ పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భముగా గవర్నర్ చిన్నం రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మాదేశం వసంత్ కుమార్,రీజినల్ కార్యదర్శి కొండాయగుంట రాము,బందారు వేంకటేశ్వరరావు,పోతుల విల్సన్ రాజు,కోరంగి నాగ మల్లీశ్వరి,షఫీ,హేమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

మైక్రోసాఫ్ట్ కంపెనీ నందిగామలో 25 ఎకరాలలో విస్తరించనుందా...?



విశాలాంధ్ర- నందిగామ : ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్ తమ కంపెనీ వ్యాపారాలను అమరావతి ప్రాంతంలో విస్తరించనుందా అంటే వారు వేస్తున్న అడుగులను బట్టి అవుననే చెప్పవచ్చు ఇటీవల అమరావతి సి ఆర్ డి ఏ ప్రాంతంలో గల ప్రముఖ పట్టణం నందిగామ నందు సుమారు 25 ఎకరాల భూమిని 181 కోట్ల రూపాయల ను వెచ్చించి కొనుగోలు చేసినట్టుగా ప్రముఖ ఇంగ్లీష్ దినపత్రిక వెబ్సైట్ నందు పొందుపరిచిన దాన్ని బట్టి చెప్పవచ్చు ఒకవేళ అదే జరిగితే నందిగామ పరిసర ప్రాంతాలలో అత్యధికంగా భూముల ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లుగా వ్యాపారవేత్తల పేర్కొంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చెవిటికల్లు వద్ద నిర్మాణం తలపెట్టిన ఐకాన్ బ్రిడ్జి గాని పూర్తయితే నందిగామ కు మంచి మహర్దశ వచ్చే అవకాశం ఉంది కారణమేమంటే ఇటు హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే మార్గంలో నేషనల్ హైవే కి అనుసంధానంగా ఉన్న ప్రముఖ పట్టణంగా పేరొందిన నందిగామ సాఫ్ట్వేర్ కంపెనీకి అనుకూలమైన పరిస్థితులు కలవు ఒకవేళ నందిగామ ను ఎంచుకుంటే నందిగామ నుండి ఐకాన్ బ్రిడ్జి ద్వారా అమరావతికి చేరుకోవాలంటే కేవలం 35 కిలోమీటర్ల దూరంలో అమరావతి సచివాలయం కలదు.అలాగే హైదరాబాద్ చేరుకోవాలంటే ఆరు లైన్ల రోడ్డు ఇటీవల కేంద్ర ప్రభుత్వం డెవలప్ చేయడానికి మొదలుపెట్టిన నేషనల్ హైవే రోడ్డు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్నా కానీ కేవలం 3 గంటల ప్రయాణం తో హైదరాబాద్ చేరుకోవచ్చు కాబట్టి మైక్రోసాఫ్ట్ కంపెనీ లాంటి దిగ్గజమైన సాఫ్ట్వేర్ కంపెనీలు సైతం నందిగామ వైపు చూస్తున్నాయి. అన్ని రంగాలలో ముందుకు పోతున్న సందర్భంలో సాఫ్ట్వేర్ కంపెనీ లాంటిది నందిగామకు వస్తే లక్షలాది మంది జీవనోపాధి లభిస్తుందని పలువురు ఆనందిస్తున్నారు.

భీమా 5వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, లక్కీడ్రా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణ భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ జ్యువెలరీ బ్రాండ్‌లలో ఒకటైన భీమా, తమ విజయవాడ స్టోర్ 5వ వార్షికోత్సవాన్ని ప్రత్యేకంగా మూడు రోజుల కార్యక్రమంతో జరుపుకుంటోంది. ఈ అద్భుతమైన మైలురాయిని పురస్కరించుకుని, ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రత్యేకమైన వార్షికోత్సవ ఆఫర్‌లను అందిస్తోంది. ప్రతి గ్రాము బంగారంపై రూ. 500 వరకు తగ్గింపు, వెండిపై కిలోకు రూ. 5,000 వరకు తగ్గింపు, వజ్రాలపై క్యారెట్ కు ఫ్లాట్ రూ. 7,000 క్యాష్ బ్యాక్, రూ. 1 లక్ష వరకు విలువైన ఉచిత బహుమతి కార్డ్ ను పొందవచ్చు. అదనంగా, ఈ వార్షికోత్సవ షోరూమ్‌ను సందర్శించే కస్టమర్‌లు ప్రత్యేక లక్కీ డ్రాలో పాల్గొనే అవకాశం ఉంటుంది. రెండు అప్రిలియా స్కూటర్‌లను గెలుచుకునే ఉత్తేజకరమైన అవకాశం ఉంది.

'బజాజ్ ఫిన్సర్వ్ హెల్త్‌కేర్ ఫండ్'ని ప్రారంభించిన బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బజాజ్ ఫిన్సర్వ్ హెల్త్‌కేర్ ఫండ్ను ప్రారంభించినట్లుగా బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ నేడిక్కడ ప్రకటించింది. ఇది ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఇది హెల్త్, వెల్నెస్ సంబంధిత రంగాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. ఈ ఫండ్ సబ్స్క్రిప్షన్ కోసం డిసెం బర్ 6న తెరవబడుతుంది మరియు న్యూ ఫండ్ ఆఫర్ వ్యవధి డిసెంబర్ 20, 2024న ముగుస్తుంది.

కైలాక్ ధరలను ప్రకటించిన స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్కోడా ఆటో ఇండియా సబ్-4ఎం ఎస్‌యువి విభాగంలోకి తొలిసారిగా ప్రవేశించిన కైలాక్, ఇప్పుడు దాని మొత్తం శ్రేణి వేరియంట్లు మరియు ధరలతో విడుదలైంది. కైలాక్నాలుగు వేరియంట్ ఎంపికలలో వస్తుంది- క్లాసిక్, సిగ్నేచర్, సిగ్నేచర్+ మరియు ప్రెస్టీజ్, ఎసువి కైలాక్ క్లాసిక్ ట్రిమ్ కోసం రూ 7.890 లక్షల ప్రారంభ ధరను కలిగి ఉంది. టాప్-ఆఫ్-ది-లైన్ కైలాక్ ప్రెస్టీజ్ రూ 14,40, 000 లక్షలకు విక్రయించబడుతుంది. అంతేకాకుండా. మొదటి 33,333 మంది కస్టమర్లు కాంప్లి మెంటరీ 3 సంవత్సరాల స్టాండర్డ్ మెయింటెనెన్స్ ప్యాకేజీని పొందుతారు. కైలాక్ కోసం బుకింగ్లు ఈరోజు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతాయి, డెలివరీలు జనవరి 27,2025న ప్రారంభమవుతాయి.

అంబేద్కర్ కు సమతా సైనిక్ దళ్ ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సమతా సైనిక్ దళ్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా విజయవాడ నగరంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమతా సైనిక్ దళ్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ ఏసుపోగు నాగేశ్వరావు, సమతా సైనిక్ దళ్ మహిళ అధ్యక్షురాలు కొమ్మని కవితలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ పాపగంటి సుధాకర్, సమతా సైనిక్ దళ్ తెలంగాణ స్టేట్ మహిళా ప్రెసిడెంట్ ఏసు పోగు సుజాత , సమతా సైనిక్ దళ్ మహిళ ఉపాధ్యక్షురాలు గొర్రెపాటి మరియమ్మ , సమతా సైనిక్ దళ్ మైలవరం నియోజక వర్గం అధ్యక్షురాలు టి.స్వప్న, సమతా సైనిక్ దళ్ మైలవరం నియోజకవర్గం ఉప అధ్యక్షురాలు మానస రాణి, ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజర్ బుడుగు శామిల్, ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజర్ మాతంగి కోటయ్య పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించి ఆయన పాదాల వద్ద పూలతో సత్కరించారు. సమతా సైనిక్ దళ్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీ నిర్వహించారు.

దేశవ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అసాధారణమైన, అసమానమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తూ, ఇసుజు మోటార్స్ ఇండియా దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇసుజు ఐ-కేర్వింటర్ క్యాంప్'ను ప్రకటించింది. ఇసుజు డి-మాక్స్ పికప్‌లు, ఎస్యువియాల శ్రేణి కోసం రూపొందించబడిన ఈ సేవా శిబిరం దేశవ్యాప్తంగా ఉన్న ఇసుజు వాహన యజమానులందరికీ అనేక రకాల ఉత్తేజకరమైన ప్రయోజనాలు, నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. ఇసుజు కేర్ యొక్క చొరవ, మాన్‌సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్‌లలో ఈ నెల 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించబడుతుంది. ఈ కాలంలో, కస్టమర్‌లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను పొందవచ్చు.